# జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

## -జిల్లా ఎస్పీ బాలస్వామి

**మెదక్ అర్బన్, జనవరి31 ప్రభాతవార్త:**
మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఫిబ్రవరి 1వ తేదీ నుండి 29వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజా ధనానికి నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.




## రైస్ మిల్లులను తనిఖీ చేసిన తహసీల్దార్

**బెజ్జంకి, జనవరి 31, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని 8 రైస్ మిల్లులను బుధవారం తహశీల్దార్ ఎర్రోళ్ల శ్యామ్ అకస్మికంగా తనిఖీ చేసి రైస్ మిల్లుల దిగుమతి, ఎగుమతుల రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి ధాన్యం స్వీకరించి నిబంధనల మేరకు మర అడించిన బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికి అందివ్వాల్సి ఉండగా రాష్ట్రంలో పలు రైస్ మిల్లులో బియ్యం పక్కదారి పడుతున్నాయనే సమాచారం మేరకు రైస్ మిల్లులు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలో రైస్ మిల్లుల రికార్డులు సరిగానే ఉన్నాయని తెలిపారు. అయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.


రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న అధికారులు

# మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**-పనులు ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే**


సిర్గాపూర్‌లో అభివృద్ది పనులకు శ్రీకారం చుడుతున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సిర్గాపూర్, జనవరి 31, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో బుధవారం పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డిలు పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. సిర్గాపూర్‌లో నూతనంగా నిర్మించిన నరగామ పంచాయితీ భవనం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవనం, సర్వేదయ గ్రామ సేవ ఫౌండేషన్ గ్రంథాలయంలను ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ చదువును ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని, చదువు కొరకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను సైతం నల్లవాడు గురుకుల పాఠ శాలలో విద్యను అందుకున్నట్లు గుర్తు చేశారు. ఉన్నతులుగా ఎదిగేందుకు క్రమ శిక్షణతో విద్యను అందుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ వల్లూరి క్రాంతి పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఈఓ వెంక టేశ్వర్లు, డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌డిఓ వెంకటేష్, తహసీల్దార్, ఎంపిడిఓ, ఈఓ, ఎంపిపి మహిపాల్‌రెడ్డి, జడ్పీటిసి స భ్యులు రాఘవరెడ్డి, సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి, ఎంపిటిసి సభ్యులు పీరప్ప, కేజీబీఈ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# గర్భిణీలకు, చిన్న పిల్లలకు బలమైన పౌష్టికాహారం అందించాలి

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్**


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు బలమైన పౌష్టికాహారం అందించాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అదేశించారు. మండల పరిధిలోని గౌరాయిపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో తల్లుల, బాలింతల, 3 నుంచి 6 యేండ్లలోపు పిల్లలకు అందుతున్న అంగన్‌వాడీ సేవలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల బరువు, ఎత్తులను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ అవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అమె మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వైద్య అరోగ్యశాఖ ద్వారా అందిస్తున్న సేవలను పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో పరీక్షలు బాగా రాయాలని పరీక్షలు రాయడానికి సన్నద్ధం కావాలని సూచించారు. గ్రామంలో గల నర్సరీ, తడి, పొడి చెత్త డంపింగ్ యార్డును ఎంపిడిఓతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రామ్‌గోపాల్‌రెడ్డి, ఎంపిడిఓ అనురాధ, జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారి మేరీ, సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపిటిపి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఈవీఎంల నిర్వహణను పూర్తి చేయాలి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, జనవరి31 ప్రభాతవార్త:**
రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం, హైదరాబాద్ నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్ మాట్లాడుతూ త్వరలో పార్లమెంట్ ఎన్నికలు రానున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం ఈవీఎంల నిర్వహణ ఏర్పాట్లను పూర్తి చేయాలని, ఈవీఎంలను తనిఖీ చేసి పరిశీలించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని నియోజకవర్గాల వారీగా అవసరమైన ఈవీఎంలను, వీవీ ప్యాట్‌లను కేటాయించాలన్నారు. ఈవీఎం, వీవీ ప్యాట్‌ల నిర్వహణ కోసం సిబ్బంది కేటాయింపు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈవీఎంలలో సమస్యలు ఉంటే ఈసీఐ దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఈవీఎంలను, వీవీ ప్యాట్‌ల కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఈసీఐ నిబంధన మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలియజేశారు.

## సర్పంచ్‌ల సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి


సర్పంచ్‌లను సన్మానించిన దృశ్యం

**దుబ్బాక, జనవరి 31, ప్రభాతవార్త :**
తెలంగాణ గ్రామీణ అభివృద్ధిలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. 5 యేండ్ల పదవీ కాలం పూర్తి కావడంతో వారి వీడ్కోలు సందర్భంగా సర్పంచ్‌లను ఘనంగా సత్కరించి మాట్లాడారు. తెలంగాణ తొలి సిఎం కెసిఆర్ నాయకత్వంలో నూతన పంచాయతీ రాజ్ చట్టానికి రూపకల్పన చేసి గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కెసిఆర్ అడుగు జాడల్లో సర్పంచ్‌లు ముందుకు సాగడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గ్రామ గ్రామాన శ్మసన వాటికలు, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లు, డంపింగ్ షేడ్లు, నర్సరీలు, పార్కులు, క్రీడా మైదానాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామీణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన సర్పంచ్‌ల పాత్ర చాలా గొప్పదన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలువడానికి కృషి చేసిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ సమీపంలో గంజాయి స్వాధీనం

**హత్నూర జనవరి 31: ప్రభాతవార్త:**
గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని హత్నూర పోలీసులు బుదవారం ఆదుపులోకి తీసుకున్నారు. హత్నూర పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ ఓఫంక్షన్‌హాల్ సమీపంలోని వ్యవసాయక్షేత్రంలో ఉంటూ గంజాయిని విక్రయిస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన రాదేశ్యామ్ అనే వ్యక్తి నుండి సుమారు కిలోన్నర గంజాయిని హత్నూర ఎస్.ఐ.సుభాష్ ఆద్వర్యంలో సిబ్బంది అక్కడికి చేరుకొని తరిఖీలు నిర్వహించి అతని నుండి స్వాధీనం చేసుకున్నారు. హత్నూర పోలీసులు కెసు దర్యాప్తు చేస్తూన్నారు


గంజాయిని పరిశీలిస్తున్న హత్నూర ఎస్.ఐ.సుభాష్

# వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తే ఎందుకు పట్టించుకోవడం లేదు?

**-కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ తీరుపై విరుచకపడ్డా సభ్యులు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
మెదక్ రోడ్డులో గృహ నిర్మాణం కోసం అనుమతులు తీసుకొని వ్యాపారం కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎందుకు పట్టించుకోవడం లేదని..అట్టి స్థలం కోర్టు పరిధిలో ఉండగా అనుమతులు ఎలా మంజూరు చేస్తారని కౌన్సిలర్లు కాటం శోభరాఘురాం, ధర్మవరం బ్రహ్మంలు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్‌ను నిలదీశారు. సిద్దిపేట మున్సిపల్ సర్వసభ్య సమావేశం బుధవారం చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందనికాడికి దండుకొని అనుమతులు ఇస్తారా అన్ని తీవ్రస్థాయిలో విరుచకపడ్డారు. ఈ విషయమై కమిషనర్ సంపత్‌కుమార్ స్పందిస్తూ సంబంధిత పరిశీలన చేస్తామని సభ్యులకు తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు కెసిఆర్‌నగర్‌లో పారిశుధ్య నిర్వహణ కోసం గత సమావేశంలో నిధులు కేటాయిస్తూ తీర్మాణం చేయడం పట్ల సభ్యులు మరో సారి అరా తీశారు. సంబంధిత కాంట్రాక్టర్ మర్మత్తుల నిర్వహణ ఎంత కాలం ఉంది జీవో కాఫీలు చూపించాలని సభ్యులు కమిషనర్‌ను పట్టుబట్టారు. 12వ వార్డులో ఓ ఇంటి పహారీ గోడ కూల్చవేతపై సభ్యులు మున్సిపల్ అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. పహారీ గోడ కూల్చివేతకు కౌన్సిలర్‌కు ఏమి సంబంధమని ప్రశ్నించారు. గత కౌన్సిల్ సమావేశంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం సేకరించిన భూమికి సంబంధించి సర్వే అధికారులకు కమిషనర్ లేఖ రాయకపోవడంతో సభ్యులు ధర్మవరం బ్రహ్మం, నాయకం లక్ష్మణ్, హర్షిద్, రియాజ్‌లు అగ్రహం వ్యక్తం చేశారు. సర్వే అధికారులకు లేఖ రాయడంలో కొంత అలస్యం జరిగిందని కమిషనర్ సభ్యులకు వివరించారు. కౌన్సిలర్లు సాకి బాల్‌లక్ష్మీఅనంద్, ముస్తాల శ్రీదేవిబుచ్చిరెడ్డి, అలకుంట్ల కవిత, జయ, అడ్డగట్ల కావేరి తదితరులు తమ తమ వార్డులో నెలకొన్న పలు సమస్యలతో పాటు సీసీ రోడ్ల నిర్మాణాలపై సభ దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు వార్డులో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధితశాఖ అధికారులకు సూచించారు. డిఈ, ఎఈలు, శానిటరీ అధికారులు పట్టణంలో ఎప్పటికప్పుడు పర్యటించి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జ ంగిటి కనకరాజు, సభ్యులు గుండ్ల యోగి, అనగోని వినోద్‌గౌడ్, పయ్యావుల పూర్ణిమ ఎల్లం, సాయి ఈశ్వర్‌గౌడ్, వరల కవితసురేష్, కొండం కవితసంపత్‌రెడ్డి, నాయిని చంద్రం, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు

# ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన చేయాలి : సీపీ అనురాధ



వన్ టౌన్ పోలీసు స్టేషన్‌ను రికార్డులను పరిశీలిస్తున్న సీపీ డా॥అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
ప్రతి కేసులో పారదర్శంకగా పరిశోధన చేయలని..ప్రతి కేసులో క్వాలిటీ పరిశోధన ఉండాలని సీపీ డా॥అనురాధ పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. జిల్లా కేంద్రంలోని వన్ టౌన్, ఉమెన్ పోలీసు స్టేషన్లలతో పాటు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్, పోలీసు సబ్సిడరీ క్యాంటీన్‌ను అమె బుధవారం సందర్శించి పోలీసు స్టేషన్ల చుట్టూ పరిసర ప్రాంతాలను, రికార్డులు, సిడి ఫైల్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించడంతో పాటు అరోగ్యంపై సైతం శ్రద్ధ వహించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్దులై విధులు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై సైతం అవగాహన కల్పించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా పెట్టాలన్నారు. సీసీ కెమెరాల ఉపయోగాలను ప్రజలకు, వ్యాపారులకు వివరించాలన్నారు. పని చేయని సీసీ కెమెరాలను మర్మత్తులు చేయించాలన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐలు కృష్ణారెడ్డి, దుర్గ, ధరణికుమార్, ఎస్ఐలు నర్సింగరావు, రంజిత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## హుస్నాబాద్ శివాలయం వీధిలో దొంగతనం

**-మూడు తులాల బంగారం,లక్ష రూపాయల నగదు చోరీ**
**-క్లూస్‌టీంతో పరిశోధన చేపట్టిన పోలీసులు**


హుస్నాబాద్ శివాలయం వీధిలో సాయంసంధ్యవేళ ఇంట్లో దొంగతనం క్లూస్‌టీంతో పరిశోధిస్తున్న పోలీసులు

**హుస్నాబాద్, జనవరి31, ప్రభాతవార్త**
హుస్నాబాద్ పట్టణంలోని శివాలయం వీధిలో దామిడి చంద్రారెడ్డి అనే వ్యక్తి ఇంటిలో బుధవారం సాయంసంధ్య వేళలో ఇంటిలో లేని సమయంలో దోపిడిదొంగలు పడి ఇంటిలో చొరబడి భద్రపరుచుకున్న మూడు తులాల బంగారు ఆభరణాలతో పాటు లక్ష రూపాయల నగదును దోచుకున్న సంఘటన జరిగింది. అయితే దామిడి చంద్రారెడ్డి గత మూగు రోజుల క్రితం వేరే ఊరికి వెళ్ళారని ఈరోజు వచ్చి చూసుకోగా దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ తన పోలీస్‌బలగాలతో పరిశీలించి క్లూస్‌టీంను రప్పించి పరిశోధన సాగిస్తున్నారు..ఈ సంఘటనపై ఎస్ఐ తోట మహేష్ మాట్లాడుతూ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. సాయం వేళలో పట్టణ శివాలయం వీధిలో దొంగతనం జరగడం పట్ల పట్టణవాసులు భయాందోళణకు గురవుతన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : కలెక్టర్

**-జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం**



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టరు వల్లూరి క్రాంతి

**నారాయణఖేడ్, జనవరి 31 ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ నియోజకవర్గం అభివృద్ధి పై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టరు వల్లూరి క్రాంతి అన్నారు. బుదవారం నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులో గలకన్వెన్షన్ హాల్‌లో నారాయణఖేడ్ నియోజకవర్గ స్థాయి ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు వల్లూరి క్రాంతి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలో చేపట్టిన పనులను అమలవుతున్న వివిధ కార్యక్రమాలపై సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఆయా హాస్టళ్లల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సంబంధించిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో గత సంవత్సరం, పరీక్ష పలితాలు ఏ విధంగా ఉన్నాయని ఈ సంవత్సరం పదోతరగతిలో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత శాతం సాదించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. పంచాయతీ రాజ్ శాఖలో చేపట్టిన ఆయా పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులు ఏమైన ఉంటే తొందరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కూడా రోగులకు వైద్య సేవలు డాక్టర్లు అందుబాటులో ఉండి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తేవాలని కలెక్టరు ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన నారాయణఖేడ్ నియోజకవర్గా అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని అన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, నియోజకవర్గంలోని ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన నారాయణపూర్ విద్యార్థినులు


అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినిలతో ప్రదానోపాధ్యాయులు శ్రీనివాస్‌జాదవ్

**నర్సాపూర్, జనవరి 31.ప్రభాతవార్త:** అథ్లెటిక్ చాంపియన్ షిప్ లో నారాయణపూర్ విధ్యార్థు లు తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యయులు ఎల్ శ్రీనివాస్‌జాదవ్ తెలిపారు. బుధవారం మెదక్ లోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగిన అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీల్లో నర్సాపూర్ మండలంలోని నారాయణపూర్ పాఠశాల విద్యార్థిని పి.వరునిక 300 మీటర్స్,50 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ బహు మతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగాబ్రాడ్ జంప్‌నందు ద్వితీయ బహుమతి పొం దిందని తెలిపారు. అలాగె మరో విద్యార్థిని పి.లాస్య బ్రాడ్ జంప్ లో ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా 50 మీటర్ల నందు ద్వితీయ స్థానం 300 మీటర్లలో కూడ ద్వితీయ స్థానం పోందిందని ప్రదానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాస్‌జాదవ్ తెలిపారు. అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విధ్యార్థినులు పి.వరునిక, పి.లాస్యలను మండల విద్యాధికారి బుచ్యానాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాస్ జాదవ్ తదితరులు అభినందించారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

**చిన్నశంకరంపేట, జనవరి 31, ప్రభాతవార్త:**
మండల పరిధి కామారంలో సర్పంచి యాదగిరి సౌజన్యంతో నిర్మించిన తెలంగాణ తల్లి విగ్రహాలన బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, సర్పంచి పూలపల్లి యాదగిరి యాదవ్, వైస్ ఎంపీపీ సత్యంగౌడ్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మార్పిఎస్ నాయకులు మురళి, సత్య నారాయణ, కర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.


తెలంగాణ తల్లి విగ్రాహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## బోర్పట్ల పరిశ్రమలో రెండువారల వ్యవధిలో ఇద్దరు కార్మికుల మృతి

**హత్నూర జనవరి 31: ప్రభాతవార్త:**
హత్నూర మండలంలోని బోర్పట్ల గ్రామం పరిధిలోని ఏపిటోరియా పరిశ్రమలో బోర్పట్ల గ్రామానికి చెందిన కార్మికుడు కొప్పు నర్సింలు మృతి చెందిన ఘటన స్థానికంగా చర్చనీయంశమైంది. ఇదే పరిశ్రమలో రెండు వారాల వ్యవదిలో ఇద్దరు కార్మికలు మృతి చెందడం స్థానికంగా చర్చకు దారితీసింది. ఈనెల 16న.పచ్చిమబెంగాల్‌కు చెందిన హరిపాండ మెహత అనే కార్మీకుడు విధులు నిర్వహిస్తూ కుప్పకూలీ పోవడంతో అసుపత్రికి తరలించగా మృతి చెందాడు. మంగళవారం బోర్పట్ల గ్రామానికి చెందిన కొప్పు నర్సింలు అనే యువకుడు, పరిశ్రమలో విధులు నిర్వహిస్తూ కుప్పకూలీపోవడంతో అసుపత్రికి తరలించగా అతను కూడ మృతి చెందాడు. రెండు వారాల వ్యవధిలో ఇద్దరు కార్మీకులు మృతి చెందడం ఇరు కుటుంబాలలో విషాదం నింపింది. బోర్పట్ల గ్రామానికి చెందిన మృతుడు నర్సింలుకు భార్య అనిత, రక్షిత, హర్షిత ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతునికి న్యాయం చేయాలని గ్రామస్థులు పరిశ్రమ ముందు ఆందోళన చేశారు. యాజమాన్యం ప్రతినిధులు, మృతుని కుటుంభీకుల, గ్రామస్థుల మధ్య చర్చలు జరిగాయి. నష్టపరిహారం ఇవ్వడానికి పరిశ్రమ యాజమాన్యం అంగీకరించడంతో అందోళనను విరమించారు.

## స్వామి వారిని దర్శించుకున్న మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ

**కొమురవెల్లి, జనవరి 31, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ సందెపోగు మహేందర్ బుధవారం దర్శించుకోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలయ అధికారులు, అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు పడిగన్నగారి అంజయ్య, దేవాలయ, పోలీసు సిబ్బంది నరసింహులు, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

# సర్పంచ్‌లకు ఘన సత్కారం



సర్పంచ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, జనవరి 31, ప్రభాతవార్త :** సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి కావడంతో ఎంపిపి తలారి కీర్తన కిషన్, జడ్పీటిసి సిలివేరు సిద్దప్ప అధ్వర్యంలో కొమురవెల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్పంచ్‌లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి కీర్తన కిషన్ మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్‌లు 5 యేండ్ల కాలంలో ఎన్నో గొప్ప పనులు చేశారని తెలిపారు. సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనులు, సేవలను ప్రజలు ఎప్పుడు గుర్తుంచుకుంటారని తెలిపారు. భవిష్యత్‌లో గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను సంబంధిత అధికారులతో మాట్లాడి ఇప్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అనురాధ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డా॥ సత్యనారాయణ

**బెజ్జంకి, జనవరి 31, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే డా॥ కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించి రూ. కోటి 40 లక్షల పలు అభివృద్ధి పనులకు శ oకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టాయిలెట్స్ నిర్మాణం, ప్రభుత్వ బాలికల పాఠశాలలో గ్రంథాలయ నిర్మాణం, అలాగే మండలంలోని చెరువు మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అలాగే మండల పరిధిలోని గూడెం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అయా కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు లింగాల నిర్మల, కనగండ్ల కవిత, ద్యావనపల్లి మంజుల, దేవ రాజశ్రీ, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఒగ్గు దామోదర్, శ్రావణ్, వేణు, హరికృష్ణ, ప్రవీణ్, పోచయ్య, రవి, వెంకటేశ్వరరావు, నాగరాజు, శ్రీకాంత్, చెన్నారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

### మండల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, జనవరి 31, ప్రభాతవార్త :** మండల పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే డా॥కవ్వంపల్లి సత్యనారాయణను మండల ఎస్టీయూ, టిఎస్ యూటీఎఫ్, డీటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికుల నియామకం, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, పెండింగ్ డిఎలను విడుదల చేయించాలని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, వడ్లకొండ శ్రీనివాస్, శంకరాచారి, రామంచ రవీందర్, ప్రవీణ్‌కుమార్, గిరిబాబు, నర్సింహ్మరెడ్డి, నాగయ్య, సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమాలపై ఏసిబితో విచారణ జరిపించాలి

**-బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వినర్ రవిందర్‌గౌడ్**

**హుస్నాబాద్, జనవరి31, ప్రభాతవార్త**

హుస్నాబాద్ నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ పార్టీ పాలకులతో పాటు వివిధ పార్టీల నాయకులు చేసిన భూ అక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఏసిబితో విచారణ జరిపించాలని బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వినర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుదవారం హుస్నాబాద్‌లో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 2009 నుండి 2013 వరకు ఎన్నో ప్రభుత్వ, అసైండ్ భూములు కబ్జాకు గురయ్యాయన్నారు. దాదాపు 6 సంవత్సరాల క్రితం ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని అప్పటి తహశీల్ధార్ వాణికి ఫిర్యాదు చేయగా స్పందించిన ఆమె అట్టి భూమిని ఎవరు కొనరాదు అని బోర్డు రాయించి పెట్టిన భూమిని కూడా వొదలకుండా కబ్జా చేశారన్నారు. ఇక ధరణిలో ఉన్న సమస్యల వల్ల భూముల అనుభవదారులను తీసేయడంతో వివిద పార్టీల నాయకులు యదేచ్చగా ఆక్రమించుకుని ప్రశ్నించే అధికారులను నాయకులపై బెదిరింపులకు దిగారన్నారు. అసైండ్ భూముల్లో రిజిస్టేషన్ డాక్యూమెంట్లు ఉండనందున పక్కన ఉన్న వారి ఇంటి నంబర్లతో గతంలో అక్కడ ఇండ్లు ఉన్నట్టు గ్రామ పంచాయతీ, పురపాలక రికార్డుల్లో సృష్టించి భూములను కాజేశారన్నారు. ఇలాంటి వారిని గుర్తించి ప్రభుత్వ భూములను లాక్కోవడంతో పాటు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

**హుస్నాబాద్, జనవరి31, ప్రభాతవార్త**

మండలంలోని కూచనపల్లి గ్రామానికి చెందిన మాటూరి రవి ఇటీవల తాటి చెట్టుపై నుండి కిందపడి మరణించడంతో పాటు అదే గ్రామానికి చెందిన అయిలేని సాంబరెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న నేషనల్ సర్వీస్ సొసైటీ సభ్యులు బుధవారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్బంగా వారికి సంస్థ అడ్వేజర్ న్యాయవాది మడప రాజిరెడ్డి సహకారంతో వారి కుటుంబాలకు 50కిలో చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి యాదవరెడ్డితో పాటు సొసైటీ సభ్యులు వంశీ, రంజిత్, నిమ్మ కంటి కార్తీక్, శ్రవన్, రామ్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువను తాను పూడ్చలేదు..కుట్రతోనే రాజకీయంగా నాపై ఆరోపణలు

**-మురికి కాలువ నిర్మాణంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్న మాజీ కౌన్సిలర్**

**-పదకొండవవార్డులో మురికికాలువ పూడ్చివేసిన అంశంపై తీవ్రంగా ఖండించిన ప్రతిభారాణి**



హుస్నాబాద్ పదకొండవార్డులోని కాలనీలో మురికికాలువ పూడ్చివేసిన అంశంపై మాట్లాడుతున్న మాజీ కౌన్సిలర్ ప్రతిభారాణి

**హుస్నాబాద్, జనవరి31, ప్రభాతవార్త**

పట్టణంలోని పదకొండవ వార్డులోని కాలనీలో మురికికాలువ తాను పూడ్చలేదని స్పష్టం చేస్తూ పూడ్చివేసిన అంశంపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదని తిరిగి నిర్మాణాన్ని తాను అడ్డుకోవడం లేదని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పచ్చిటమ్ల ప్రతిభారాణి స్పష్టం చేశారు. ఈ విషయంపై ప్రతిభారాణి ప్రభాతవార్తతో మాట్లాడుతూ తనపై లేనిపోని ఆరోపణలకు దిగి రాజకీయంగా కుట్రతోనే ఇలా అవాకులు చవాకులు పేల్చుతూ మాట్లాడారని ప్రతిభారాణి తీవ్రంగా ఖండించారు. తనపై మురికి కాల్వను పూడ్చారు...వీధిలో మురికి నీటిని తేలుస్తున్నారు అనే శీర్షికతో సోమవారం ప్రభాతవార్తలో ప్రచురితమైన వార్తకు పచ్చిమట్ల ప్రతిభ స్పందించారు. తనపై ఎలాంటి ఆరోపనలు లేకున్నా గత శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ పేరును చెప్పుకుంటూ బదునాం చేసేలా ఆరోపించారని ఈవిషయంలో తాను అలా వ్యవహరించలేదని ఆమె స్పష్టం చేశారు. ఈ కాలనీలో హుస్నాబాద్ పట్టణం మున్సిపాలిటీగా ఏర్పడక ముందు అప్పటి గ్రామపంచాయితీ వార్డుసభ్యులు గురాల లింగారెడ్డి ఈ మురికికాలువను పూడ్చివేశారని ఈ కాలనీలోని అందరికి తెలుసని ప్రతిభారాణి వివరించారు. ఈ మురికికాలువ విషయంలో తాను పూడ్చిట్లుగా ఆరోపించడంలో ఎలాంటి అర్థం లేదని ఖండించారు. మురికాలువ నిర్మాణం విషయంలో తనకెలాంటి అభ్యంతరాలుండబోవని కాలనీవాసులకు తేల్చి చెప్పారు, ఒక మహిళా ప్రజాప్రతినిధిగా అప్పుడు బాద్యతలను నిర్వర్తించిన తనను అభాసుపాలు చేస్తూ ప్రస్తుతం వారి పబ్బం గడుపుకునేందుకు ఇలాంటి చులకన రాజకీయాలను పాల్పడటం సరికాదని వారికి హితవు చెప్పారు. ఈ మురికి కాలువ నిర్మాణం విషయంలో ఎలాంటి బహిరంగ విచారణకు అయినా తాను సిద్దమేనని ప్రతిభారాణి వారికి సవాల్ విసిరారు. ఇప్పటికైనా వారు వాస్తవాలను తెలుసుకుని ఆరోపిస్తే సబబుగా ఉంటుదని తనపై ఆరోపణలు చేసినవారికి కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా వారి ఆరోపణలను నిరూపించాలని వారికి సవాల్ చేశారు.

# పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ స్థానాన్ని కైవసం చేసుకుందాం

**-మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**



మైనంపల్లిని కలిసిన ఎన్ఎస్‌యూఐ నాయకులు

**సిద్దిపేట రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా పార్టీ శ్రేణులతో పాటు ఎన్ఎస్‌యూఐ నాయకులు సైనికుల్లా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు సూచించారు. హైదారాబాద్‌లో బుధవారం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కో-అర్డినేటర్ దాసరి రాజు అధ్వర్యంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ త్వరలోనే సిద్దిపేటకు వస్తానని పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గం పార్టీ శ్రేణులకు ఎల్లావేళాల అందుబాటులో ఉంటానని వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్, సిద్దిపేట నియోజకవర్గం అధ్యక్షులు బడికోల్ రాకేష్ యాదవ్, రూరల్ మండల అధ్యక్షులు రఘుపతి, నంగునూర్ మండల అధ్యక్షులు మహేష్, నాయకులు జనార్ధన్, రాకేష్, తరుణ్, సంపత్, రాకేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ వీర తెలంగాణ పోరాటానికి ఊపిరి పోశారు



స్వర్గీయ గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జనవరి 31, ప్రభాతవార్త :** ప్రజాయుద్ద నౌక స్వర్గీయ గద్దర్ 76వ జయంతి పురస్కరించుకొని సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో బుధవారం దళిత సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గద్దర్ తన మాట, అట, పాటతో వీర తెలంగాణ సాయుధ పోరాటానికి ఊపిరి పోశారని పేర్కొన్నారు. అణగారిన ప్రజానీకం కోసం గద్దర్ గళం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో గద్దర్ తన అట, పాటలతో ఉద్యమానికి ఎంతో తోడ్పాటు అందించారని తెలిపారు. గద్దర్ అట, పాటలు ఏనాటికి మరిచిపోమని భౌతికంగా అయన దూరమైన మాటలు, పాటలు, అటలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. మెదక్ జిల్లాకు గద్దర్ జిల్లాగా నామకరణం చేయాలన్నారు. సిద్దిపేటలో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఎం నాయకులు శశిధర్, ప్రజా సంఘాల నాయకులు జగన్, బత్తుల చంంద్రం, బీమసేన, మహేష్, ఇస్తారి, రాజేష్, నర్సింలుపాల్గొన్నారు.

**హుస్నాబాద్ పట్టణంలో..**

**హుస్నాబాద్, జనవరి31, ప్రభాతవార్త :** ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన హుస్నాబాద్ అమరుల స్థూపాన్ని పునర్నిర్మించాలని కోరారు పలువురు వక్తలు. బుదవారం గద్దర్ జయంతి సందర్బంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు హాజరై గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిసిసి మెంబర్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ ప్రజాయుద్ద నౌక గద్దర్ నిరంతరం పేద ప్రజల అభివృద్ధి కోసం ఆరాటపడ్డారని గుర్తు చేశారు. తన పాటలను తూటాలుగా మలిచి పాలకులను ప్రశ్నించారన్నారు. హుస్నాబాద్‌లోని అమరుల స్థూపం వద్ద గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆయన జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల రవిందర్‌గౌడ్, సుధాకర్, ముక్కెర సంపత్, కొమురయ్య, రవిందర్, గొర్ల ఐలేష్‌యాదవ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల సేవలు మరువలేనివి

**-కరోనా కాలంలో ప్రజల కోసం బాగా పని చేశారు**



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి లతా నరేందర్‌రెడ్డి

**తొగుట, జనవరి 31, ప్రభాతవార్త :** సర్పంచ్‌ల సేవలు మరువలేనివని ఎంపిపి గాంధారి లతనరేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్‌పేట ఎంపిటిసి కంకణల నర్సింహులు మాట్లాడుతూ పాఠశాలలో మరుగు దొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కరెంటు సరిగా రావడం లేదని దీంతో పంటలు ఎండిపోతున్నాయని సర్పంచ్ చంద్రం వాపోయారు. అనంతరం ఎంపిపి గాంధారి లతనరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో సర్పంచ్‌లు ప్రజలకు అనేక సేవలు అందించారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించేలా జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అనంతరం సర్పంచ్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రీధర్, సతీష్, హరికిషన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కొమురయ్య, గోవర్ధన్, కొండల్‌రెడ్డి, నర్సింలు, మల్లయ్య, వరలక్ష్మీ స్వామి, జ్యోతి మల్లారెడ్డి, రజిత, లీలాదేవి వెంకటేశం, శ్యామల అంజనేయులు, ప్రేమలత చంద్రారెడ్డి, కంకణాల నర్సింలు, స్వామి, శరత్, లత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల కృషి అమోఘం

**-ఎంపీపీ కల్లూరి అనితశ్రీనివాస్**



సర్పంచులను సన్మానిస్తున్న దృశ్యం

**రాయపోల్, జనవరి31 ప్రభాతవార్త**

చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక అప్పుల పాలయ్యామని, అసంతృప్తితో పదవి నుంచి వైదొలుగుతున్నామని రాయపోల్ మండల సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎంపీపీ కల్లూరి అనితశ్రీనివాస్ ఆధ్వర్యంలో రాయపోల్ మండల సర్పంచులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సర్పంచులకు శాలువాలు కప్పి పూలదండలు వేసి మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ..మా మెడల మీద కత్తి పెట్టి పనులు చేయించారని, చేసిన అభివృద్ధి పనులకు లక్షల రూపాయల బిల్లులు రావాల్సి ఉన్నదని వాటన్నింటినీ ఇప్పించేలాఅధికారులు చొరవ చూపాలని కోరారు. రాబోయే కొత్త సర్పంచులకు ఇలాంటి ఇబ్బందులు ఉండొద్దని అభిప్రాయపడ్డారు. ఏకగ్రీవ పంచాయితీలకు నిధులురాకపోవడంతో చాలా ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే చిన్న పంచాయితీలకు వచ్చే నిధులు సరిపడక ఆశించిన అభివృద్ధి పనులుచేయలేకపోయమని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..గత ఐదేళ్ల పదవి కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి మరువలేనిదనిఅన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి అనితశ్రీనివాస్, ఎంపీడీవో మునయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకటనర్సింహారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, ఎంపీవో లక్ష్మినారాయణ తదతరుతు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**- కలెక్టర్ వల్లూరి క్రాంతి**




పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టరు వల్లూరి క్రాంతి ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 31 ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుని ముందుకు వెళ్లాలని సంగారెడ్డి జిల్లా కలెక్టరు వల్లూరి క్రాంతి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగామ గ్రామంలో నిర్మించిన రూ.16 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని కలెక్టరు వల్లూరి క్రాంతి , ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో గ్రామ పంచాయతీల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగు నీరు, విద్యుత్ పాఠశాలల్లో విద్యార్థులకు చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టరు అన్నారు. అనంతరం నారాయణ ఖేడ్‌లోన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించి తగు ఏర్పాట్ల గురించి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ రావు, మాధురి, జాయింట్ కమిషనర్, సుదాకర్‌నాయక్, నారాయణ ఖేడ్ ఆర్డీఓ వెంకటేష్, తహశీల్దార్ దేవదాసు, ఆయా శాఖల అధికారులు అధికారులు తదిదరులు పాల్గొన్నారు.

## శ్రీరామ ప్రాణ ప్రతిష్టతో దేశమంతా పండగ వాతావరణం

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి**



శ్రీరాముని ఫోటోలు పంపిణీ చేస్తున్న బొమ్మ శ్రీరాంచక్రవర్తి

**హుస్నాబాద్, జనవరి31, ప్రభాతవార్త**

అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్బంగా దేశమంతా పండగ వాతావరణం నెలకొందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ ప్రతీ ఇంటికి శ్రీరాముని చిత్రపటాన్ని ఇవ్వాలని సంకల్పించడంతో బుదవారం హుస్నాబాద్‌లోని 20వ వార్డులో ఇంటింటికి చిత్రపటాలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా శ్రీరాంచక్రవర్తి మాట్లాడుతూ ఆ శ్రీరాముని ఆశీర్వాదంతో దేశమంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు శంకర్‌బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, నాయకులు వాసుదేవరెడ్డి, రవిందర్‌రెడ్డి, దొడ్డి శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, అక్కన్నపేట మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి, బాణాల జయలక్ష్మి, కర్ణకంటి నరేష్‌తో పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో పేదలు, రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలి

**-బిఆర్ఎస్ బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్‌గౌడ్**

**హుస్నాబాద్, జనవరి31, ప్రభాతవార్త**

ప్రభుత్వం ఏర్పాటు చేసే బడ్జెట్ సమావేశాలలో పేదలు, రైతులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి పాకాల శ్యాంసుదర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులకు కూలీలు దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసందానం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలన్నారు. అంతే కాకుండా రైతు పెట్టుబడి సహాయంగా ప్రభుత్వాలు అందిస్తున్న రైతుబంధును వెంటనే రైతులందరికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని, కేంద్ర ప్రభుత్వం అందించే కిసాన్ సమ్మాన్‌నిధిని 6వేల నుండి 12వేలకు పెంచాలన్నారు. నిత్యవసర వస్తూలపై ప్రభుత్వాలు వేస్తున్న జిఎస్టిని తగ్గించి పేదల పై పడుతున్న బారాన్ని దించాలన్నారు.

## అరుదైన వ్యాధులకు శస్త్ర చికిత్స



విలేకరులతో మాట్లాడుతున్న వైద్యులు

**సిద్దిపేట అర్బన్, జనవరి 31, ప్రభాతవార్త:** లక్షల్లో ఒకరికి వచ్చే అరుదైన వ్యాధులకు శస్త్ర చికిత్స ద్వారా నలుగురు రోగులకు 4 అరుదైన శాస్త్ర చికిత్సలు నిర్వహించి నయం చేసి రోగులను సాధారణ స్థితికి తీసుకవచ్చినట్లు సిద్దిపేట మెడికే రిచ్ వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముస్త్యాల గ్రామానికి చెందిన మల్లేశం, సిద్దిపేటకు చెందిన మనీషా, గంభీర్‌పూర్‌కు చెందిన రాజేందర్, గోనెపల్లి గ్రామానికి చెందిన లింగాచారిలకు పలు వ్యాధులు రావడంతో వారికి అరుదైన చికిత్సలు చేసి వ్యాధులను తగ్గించి సాధారణ స్థితికి తీసుకరావడం జరిగిందన్నారు. సమావేశంలో వైద్యులు అనంద్‌రాజ్, రజినీష్, త్రివిక్రమ్, కిషోర్‌చిట్టా, పర్శరాములు, తాజుద్దీన్ పాల్గొన్నారు.

## సేవ చేయడంలోనే నిజమైన తృప్తి

**-జిల్లా అధ్యక్షుడు లింగ శ్రీనివాస్**

**కొండపాక, జనవరి 30, ప్రభాతవార్త**

నిరుపేదలకు సేవ చేయడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లింగ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నారు. బుధవారం క్రియేటివ్ టీచర్స్ అసోసియెషన్ ఆధ్వర్యంలో రాజుల శ్రీనివాస్ జ్ఞాపకార్థం సిర్సనగండ్ల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 45 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు అందించే సహయ సహాకారాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి విద్యార్థులకు గత 15 సంవత్సరాల నుండి ప్లేట్లు, దుస్తులు, పరీక్ష ప్యాడ్‌లు, పేన్నులు టాలెంట్ టెస్ట్‌లకు సిద్ధమవడానికి మెటిరియల్‌తో పాటు సమాజానికి అవసరమయ్యే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నమని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు దయానంద సరస్వతి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేసిన వారికి గుర్తింపు ఉంటుంది

**-ఎంపిడి రామ్‌రెడ్డి, ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి**



గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని సన్మానించిన సర్పంచ్ మహదేవ్

**కొండపాక, జనవరి 31, ప్రభాతవార్త**

ప్రజలకు సేవచేసే ప్రజాప్రతినిధులకు విరామం అంటు ఉండదని ఎంపిడిఒ రామ్‌రెడ్డి, ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం దుద్దెడలో సర్పంచ్ అరెపల్లి మహదేవ్ గౌడ్ సర్పంచ్ తన పదవి కాలం ముగిసిన సందర్భంగా గ్రామ పంచాయతీ పాలక వర్గానికి, సహకరించిన క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మధ్య ఉంటు ప్రజలకు సేవ చేసే వారికి ఎప్పటికి అదరణ ఉంటుందని తెలిపారు. ప్రజ సేవ చేస్తుపోతే పదవులు అవే వస్తాయన్నారు. అనంతరం సర్పంచ్ మహదేవ్ మాట్లాడుతూ 5 సంవత్సరాల పాటు తనకు పాలన పరంగా సహకరించిన పాలక వర్గానికి, గ్రామ ప్రజలకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకరంతో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 5 సంవత్సరాలు గడిచిపోయయాని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెల్లి అంజనేయులు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మంచాల శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపిటిసి గురజాడ బాలాజీ, పిల్లి నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ మిద్దె శివకుమార్, కార్యదర్శి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబనికి ఆర్థిక సహాయం

**కొండపాక, జనవరి 31, ప్రభాతవార్త**

కొండపాక గ్రామానికి చెందిన ఏర్పుల నర్సవ్వ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ చిట్టి మాధురి దేవేందర్‌రెడ్డి బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ॥ 10 వేల ఆర్థిక సహాయం అందించారు.

## వైద్య ఉప కేంద్ర భవనం ప్రారంభం

**చిన్నశంకరంపేట, జనవరి 31, ప్రభాతవార్త:** మండల పరిధి చందంపేటలో నూతనంగా నిర్మించిన వైద్య ఉప కేంద్ర భవనాన్ని సర్పంచి శ్రీలత బుధవారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉప కేంద్ర భవనాన్ని నిర్మించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు శివకుమార్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ సుగుణమ్మ

## అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

**జహీరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మొగుడంపల్లిలో రూ. 10 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడి కేంద్రాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ పట్లోళ్ల సుగుణమ్మ జడ్పీటిసి సభ్యురాలు పట్లోళ్ల అరుణ మోహన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మల్లేష్‌గౌడ్, డిప్యూటీ సర్పంచన ఫసియోద్దిన్, పట్లోళ్ల రాజశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, పంచాయితీ సిబ్బంది, పారిశుద్య కార్మికులు, గ్రామ్థలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి పెద్దపీట



బాగీర్తిపల్లిలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి

**చిన్నశంకరంపేట, జనవరి 31,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నూతన గ్రామ పంచాయతీ భవనాలను నిర్మించడంతో గ్రామాలకు కొత్తశోభ ఏర్పడిందని భాగీర్తిపల్లి గ్రామ సర్పంచి దయానంద్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధి బాగీర్తిపల్లి గ్రామంలో రూ.20లక్షల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎంపీటీసీ అనురాధ, పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా ఈ నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించడం జరిగిందని, దీనికి సహకరించిన గ్రామస్తులకు, పాలకవర్గ సభ్యులకు, ఎంపీటీసీ అనురాధకు, జడ్పీటీసీ పట్లోరి మాధవి రాజుకు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు, మల్లారెడ్డి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



వెంకట్‌రావుపల్లిలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి

**చిన్నశంకరంపేట, జనవరి 31,ప్రభాతవార్త:** మండలపరిధి వెంకట్‌రావుపల్లిలో రూ.20లక్షల నిధులతో నిర్మించిన భవనాన్ని బుధవారం నాడు గ్రామ సర్పంచి ఉల్లినక్క నర్సయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఉప సర్పంచి కర్రల పద్మ, వార్డు సభ్యులు పోనబోయిన సుభాషిని, పోన్న బోయిన మల్లేషం, బెస్త రాజీరు, పెద్దింకి రాజు, ముల్కల కృష్ణ, చింతాకుల లక్ష్మీ కాసుల లావణ్య, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎక్కడ సమస్యలున్నా పరిష్కరిస్తా

### మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్



చైతన్యపురి కాలనీలో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్


**నర్సాపూర్, జనవరి 31, ప్రభాతవార్త:** ఎక్కడ సమస్యలున్నా పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అన్నారు. బుధవారం 9వవార్డు చైతన్యపురికాలనీని ఆయన మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కాలనీల్లో ఏ సమస్యలున్నా తనకు తెలియ జేయాలని కాలనీ వాసులకు సూచించారు. అదేవిధంగా ఈ కాలనీలో చిన్నచిన్న సమస్యలను రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సునీతాబాల్‌రెడ్డి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పంబళ్ళ బిక్షపతి,ఆంజనేయులుగౌడ్, నాగేశ్ తదితరులుపాల్గొన్నారు.

## గ్రామాలభివృద్దే ధ్యేయం : ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, జనవరి 31,ప్రభాతవార్త:** ప్రజల మౌళిక అవసరాలకు ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి మార్గంలో తిర్చిదిద్దడమే తమ ధ్యేయమని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి, వీరన్నగూడెం, గుమ్మడిదల గ్రామాలలో రెండు కోట్ల 20లక్షల రుపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, బీసీ కమ్యూనిటి హాల్, వీధి దీపాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులతో పాటు పరిశ్రమల సహాకారంతో శరవేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి పరిశ్రమలు సామాజిక దృక్ప థంతో ముందుకు రావాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీ ప్రవీణ, విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జిన్నారం మండలంలో...

జిన్నారం మండల పరిధిలోని సోలక్పల్లి,ఇమామ్ నగర్ గ్రామాల పరిధిలో 25లక్షల రుపాయల అంచనా వ్యయంతో చేయబడిన పల్లె ప్రకృతివనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, యుజీడీలను ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి





గావ్ చలో అభియాన్ వర్క్ షాప్‌లో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

# సంగారెడ్డిలో గావ్ చలో అభియాన్

### హాజరైన బిజెపి జిల్లాఅధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**సంగారెడ్డి టౌన్, జనవరి 31, (ప్రభాతవార్త):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బుధవారం సంగారెడ్డిలో గావ్ చలో అభియాన్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గావ్ చలో అభియాన్ రాష్ట్ర ఇన్‌చార్జి రంజిత్ మోహన్ హాజరై వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో అభియాన్ జిల్లా కన్వీనర్ హనుమంత్‌రెడ్డి, కో కన్వీనర్ చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్, ఎడ్ల రమేష్, రవికుమార్‌గౌడ్, అనంత రావు కుల్‌కర్ణి, మాణిక్‌రావు రాజశేఖర్‌రెడ్డి, పోచారం రాములు, వెంకట నరసింహారెడ్డి, రాజ గౌడ్, దోమల విజయకుమార్, నాగరాజు, వాసు పాల్గొన్నారు.

## ప్రథమ పౌరుల పదవి పరిసమాప్తం అందరీ చూపు కాంగ్రెస్ పార్టీ వైపు

### ఫైరవీల్లో నిమగ్నమైన సర్పంచులు

**నందిగామ, జనవరి 31, ప్రభాతవార్త** ఇన్నాళ్లు ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ అనుక్షణం ఆపదలో సాపదలో కష్టాల్లో కన్నీలో పెళ్లిల్లు పేరంటాల్లో అత్యవసర సమయాల్లో సేవలందించిన సర్పం చుల పదవీకాలం గురువారం అర్థరాత్రికి ముగియనుంది. బిఆర్ఎస్ సర్కార్ చేసిన అభివృద్ధి సంక్షేమ పనులు జనంలోపాపులారిటీ అయ్యామని మరో ఐదేళ్ల బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదని నమ్మి ఓవర్ కాన్ఫిడెన్స్‌తో లక్షల రూపాయల అప్పులు చేసి అభివృద్ధి పనులు చేసి మోసపోయామని సర్పంచులు తమ గోడు వెల్లబోసుకుంటున్నారు. ఎన్నికల్లో ఏమాయ జరిగిందో తెలియదుగాని ప్రజల్లో ఒక్కసారిగి మార్పు రావడంతో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో తుడిచిపెట్టుకుపో వడంతో సర్పంచులు ఆయోమయ స్థితిలో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ముందు రాజకీయ విలువలు వెనక అప్పులోల్లు పైగా సమాజ విలు వలు ఎటు తేల్చుకోలేక సందిగ్ధంలో పడ్డారు. అధికార కాంగ్రెస్ పార్టీలో చేరితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని భావించి తెలిసిన వారితో కాంగ్రెస్‌పార్టీలో చేరడం కోసం పావులు కదుపుతూ ఫైరవీలు ముమ్మ రం చేసినట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా వెలుగులోకి వస్తున్నా యి. ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీలో చేరితేనే అప్పుల భారీ నుంచి బయటపడతామని తేగిస చెప్తున్నారు.

## మండలంలో ప్రత్యేక అధికారులు

**బంట్వారం,జనవరి 31, ప్రభాతవార్త:** జనవరి నెలలో సర్పంచుల పదవీ కాలం ముగియడంతో గ్రామ పంచాయతీల పరిపాలనకు ప్రభు త్వం ప్రత్యేక అధికారుల పాలనను నేటి నుండి అమలు చేస్తుండగా మండలంలో అయా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. మండలంలో మొత్తం 11,గ్రామ పంచాయతీలు ఉండగా వాటన్నిటికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిం దని ఎంపీడీఓ పి,బాలయ్య తెలిపారు.బంట్వారం గ్రామ పంచా యతీకి ఎంపీడీఓ బాలయ్య, బస్వాపూర్ గ్రామ పంచాయతీకి ఏఓ సంధ్య, బోపున్నారం గ్రామ పంచాయతీకి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, మధ్వాపూర్ గ్రామ పంచాయతీకి సుశీల్‌కుమార్ షిండే, మాలసోమారం గ్రామ పంచాయతీకి ఏపీయం దేవయ్యను, నాగ్వారం గ్రామ పంచాయతీకి ఈసీ శ్రీనివాస్, రోంపల్లి గ్రామ పంచాయతీకి ఎంపీఓ విజయ్‌కుమార్, సల్బత్తాపూర్ గ్రామ పంచాయతీకి ఏపీఓ సుధాకర్, సూల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీకి రాజేందర్, తోర్మామిడి గ్రామ పంచాయతీకి తహాశీల్దార్ ప్రవీణ్‌కుమార్, యాచారం గ్రామ పంచాయతీకి ఏవో మచ్చేంద ర్‌ను నియమిస్తున్నట్లు అయన పేర్కొన్నారు,

## సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత

**శంకర్‌పల్లి, జనవరి 31 ప్రభాతవార్త:** మున్సిపల్‌లో నెలకొన్న సమ స్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తానని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో కౌన్సిలర్లు పార్శి రాధా బాలకృష్ణతో కలిసి రూ.8 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ మౌలిక సదుపాయాల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీ చేయడానికి నిరంతరం పాటు పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పార్శి రాధా బాలకృష్ణ, మున్సిపల్ ఏఈ, సిబ్బంది, నాయకులు మోహన్‌రెడ్డి, మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

**శంకర్‌పల్లి, జనవరి 31 ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సైదులు అన్నారు. బుధవారం ట్రాఫిక్ భద్రత వారోత్స వాల సందర్భంగా శంకర్‌పల్లిలో మోడల్ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు జరుగకుండా చూసుకోవాలని అన్నారు. ద్విచక్రవాహ నదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే కారు నడిపేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు తమ వాహనానికి బీమా డాక్యుమెంట్‌తో పాటు లైసెన్సు ఉంటేనే వాహనాన్ని బయటకు తీయాలని లేకుంటే ప్రమాదాలు జరిగి నప్పుడు వారికి బీమా వర్తించదని అన్నారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇస్తే ఆ వాహనాలు ఇచ్చిన వారితో పాటు తల్లిదండ్రుల పైనా కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అసైన్మెంట్ భూమికి పాస్ బుక్‌లు ఇవ్వాలి



ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**చౌడపూర్ జనవరి31,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మందిపాల్ గ్రామ పంచాయతీలోని 208 సర్వే నెంబరు గల అసైన్మెంట్ భూమికి కొత్త పాస్ బుక్కులు మంజూరు చేయాలని మండల తహసీల్దార్ ప్రభులుకి వినతిపత్రం అందజేశారు.గ్రామ సర్పంచ్ మంత ప్రమీల, చంద్రశేఖర్ తనయుడు మఠం రాజశేఖర్ ఆధ్వర్యంలో 208 సర్వే నెంబర్ గల రైతులతో కలిసి బుధవారం వినతిపత్రాన్ని ఎమ్మార్వోకు అందజేశారు.

## ప్రజాయుద్ధ నౌక గద్దర్‌కు ఘన నివాళులు



చౌడపూర్‌లో గద్దర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

**చౌడాపూర్ జనవరి31,ప్రభాతవార్త :** మండల కేంద్ర తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గద్దర్ జయంతి సందర్భంగా పూలే అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలం గాణ ఉద్యమ గాయకుడు గద్దర్ పోరాట జీవితాన్ని ,మలిదశ తెలం గాణ ఉద్యమంలో గద్దర్ పాటలతో ఉద్యమాన్ని ఉత్తేజపరిచారని ,గద్దర్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభు లు, గిర్ధవరి వెంకటగిరి,ఆర్ఐ లింగప్ప,యువకులు వెంకటేష్,శ్రీని వాస్, రాము,సలీం,రమేష్,మణికంఠ, యాదయ్య, ఖాజా,సాయిల, చారి, బ్రహ్మం ,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల కౌన్సిలర్ మరి నిరంజన్ రెడ్డిపై షోకాజ్ నోటీస్

**ఆదిభట్ల జనవరి31,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఆదిభట్ల మున్సిపాలిటీ కౌన్సిలర్ మర్రి నిరంజన్ రెడ్డిపై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ చెన్నారెడ్డి షోకాస్ నోటీసు లు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల కాంగ్రెస్ పార్టీ వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడుతూ సొంత పార్టీ చైర్‌పర్సన్ పైన కలెక్టర్ కు అవిశ్వాస ఫిర్యాదు చేయడం, బిజెపి,బీఆర్ఎస్ కౌన్సిలర్లతో క్యాంప్ నడుపుతున్న నైపథ్యంలో వివరణ ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ క్రమ శిక్షణ సంఘం ఉత్తర్వులు జారీ చేసింది.మరో మూడు రోజుల్లో కౌన్సిలర్ నిరంజన్ రెడ్డి వివరణ ఇవ్వకుంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే క్యాంపులో ఉన్న మరికొంతమంది కాంగ్రెస్ కౌన్సిలర్ల పైన కూడా త్వరలోనే క్రమశిక్షణ సంఘం నోటీసులు జారీ చేస్తుందని తెలిపారు.

## బ్యూటీషియన్, టైలరింగ్‌లో శిక్షణ

మొయినాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా చిలుకూ రులోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో బ్యూటీషియన్, టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు వికాస కేంద్రం జిల్లా అధికారి శైలకు మారి తెలిపారు. ఈ శిక్షణ ఈ ఏడాది ఫిబ్రవరి ఒకటి నుంచి మొద లవుతుందని తెలిపారు. బ్యూటీషియన్, టైలరింగ్‌లో రెండు నెలల శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఆసక్తి ఉన్న మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన 14 నుంచి 18 సంవ త్సరాల వయస్సు ఉన్న వారికి ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని తెలి పారు. దరఖాస్తు చేసుకునే వారు రెండు ఫోటోలు, ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు కలిగి ఉండాలని తెలిపారు. మరిన్ని వివరాలను కార్యాలయం సమయం ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం 5గంటల మధ్య7660022524కు ఫోన్ చేయాలని సూచించారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మొయినాబాద్, జనవరి 31 ప్రభాతవార్త:** యెన్కేపల్లి ఫీడర్‌లో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఉదయం పది నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, ముర్తుజగూడ ఫీడర్‌లో మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుం దని చిలుకూరు విద్యుత్ ఆపరేషన్స్ ఏఈ కె.రాజేష్ బాబు ఒక ప్రకట నలో తెలిపారు. ఈ కారణంగా యెన్కేపల్లి, ముర్తుజాగూడ, జెబిఐటి, ఆయా పరిధిలోని ఫాంహౌస్‌లు, గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు.

## పంచాయతీ పాలకవర్గ సభ్యులకు వీడ్కోలు

**నందిగామ, జనవరి 31 ప్రభాతవార్త:** నందిగామ మండలం మొదల్ల గూడ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని బుధవారం సర్పంచ్ నాగరకుంట ఉమా ప్రవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాలకవర్గంపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన పాల కవర్గ సభ్యులను ఆమె ప్రత్యేకంగా అభినందించి పూలమాలలు శాలు వాలువేసి సన్మానించారు. ఈ వేడుకల్లో ఉపసర్పంచ్ సోఫియా షఫీ ఎంపిటిసి కాట్న మాధవి రవీందర్ వార్డు సభ్యులు శ్రీను అబ్బాస్ రాజు సునీత భాగ్యమ్మ యాదయ్య శ్రీరామ్ కోఆప్షన్ నెంబర్ ఆంజనే యులు కవిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ భూమిలో నూతనంగా నిర్మించిన మొదల్లగూడ గ్రామపంచాయతీ భవనం ప్రారంభం కాకముందే ప్రోటోకాల్ పాటించకుండా కార్యాలయ పనులు నిర్వహించడంపై గూడెంలో చర్చనీయాంశం కావడం కొసమెరుపు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల చొరువ అభినందనీయం : ఎమ్మెల్యే సబితారెడ్డి

**కందుకూరు, జనవరి 31, ప్రభాతవార్త:** గ్రామాలు అభివృద్ధి సాదిస్తే దేశం అబివృద్ధి చెందుతుందని మాజీ సిఎం కేసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చేపట్టిన కార్యక్రమాల వలన గ్రామాల రూపురేకలు మారాయని ప్రజలు వెరుగైన వసతుల కల్పన జరిగిందని మహేశ్వరం శాసనసభ్యులు పిసబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. బుదవారం మండల పరిదిలోని మాదాపురం, గూడూరు గ్రామాలలో వివిద అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాపరిషత్ చేర్పర్సన్ డా తీగల అని తాహరినాద్‌రెడ్డి తో కలసి ప్రారంబించారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మా ట్లాడు తు పరిపాలనా సౌలభ్యంకోసం కొత్తగ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడం తోపాటు గ్రామ పంచాయతీలలో పారిశుద్య కార్యక్రమాలలో బాగంగా ఇంటిం టినుండి తడిపొడి చెత్తను సేకరించడానికి వాహనాలు ఏర్పాటు చేయడం డంపింగ్ యార్డులను ఏర్పాటుచేసి సేకరించిన చెత్తను ఎరువుగా మార్చడం, సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్తను పటిష్టంగా అమలు చేయడం వంటి కార్యక్రమాలను తీసుకుని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం మిషన్ భగీరత కార్యక్రమం ద్వారా ఇంటిటికి కెలాయిలద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించడం అనాదిగా మహిళలు ఎదు ర్కొంటున్న తాగునీటి కష్టాలను తీర్చడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ జరుగని విదంగా గత 5 సంవత్సరాల కాలంగా పనిచేసిన ప్రజా ప్రతినిదులు ప్రజల హృదయాలలో నిలిచిపోయే విదంగా గ్రామాలఅభివృద్ధిలో బాగస్వాములైనారని వారికి ప్రజల పక్షాన ప్రత్యేక అభివనందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చేర్పర్సన్ డాఅనితా హరినాద్‌రెడ్డి, స్తానిక సర్పంచ్‌లు మందసాయిలు, శ్రీలతశ్రీహరి తోపాటు ఎంపిపి మందజ్యోతిపాండు, జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, వైస్‌ఎంపిపి జి శమంతప్రభాకర్‌రెడ్డి, ఎఎంసి చేర్మెన్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్ర శేఖర్, వైస్ చేర్మెన్ విజయేందర్‌రెడ్డి, డైరెక్టర్‌లు, అయా గ్రామాల ప్రజా ప్రతినిదులు నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రెటరీ అత్యుత్సాహం

### అక్రమాలకు వత్తాసు పలుకుతున్న పంచాయతీ కార్యదర్శి

### పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఎంపిడివోకు ఫిర్యాదు

**బషీరాబాద్,జనవరి 31 ప్రభాతవార్త:** గ్రామయువకుల కోసం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని పలుమార్లు మొరపె ట్టుకున్న పంచాయతీ కార్యదర్శి స్పందించడం లేదని బుధవారం బషీరాబాద్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా కొట్లాపూర్ (బి) గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందన్నారు. దీనిపై అక్రమార్కులకు నోటీసులు అందించి అక్రమార్కుల చెర నుంచి ప్రభుత్వ స్థలాన్ని విడిపించి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని కొన్ని నెలల నుంచి మొరపెట్టుకుంటున్న పంచాయతీ కార్యదర్శి స్పందించడం లేదని అన్నారు. ప్రభుత్వ స్థలంలో కబ్జాలు చేసిన వారి నుంచి పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడి వారికి వత్తాసు పలుకుతున్నట్లు ఆయనపై ఆరోపణలు చేశారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి కబ్జాకు గురైన భూమిలో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### వినియోగదారులకు సౌకర్యవంతంగా అందించడమే లక్ష్యం

శామిర్‌పేట జనవరి31,ప్రభాతవార్త : ఫిబ్రవరి1 నుండి 7 వరకు అమేజాన్ ఫ్రెష్‌పై సూపర్ వేల్యూ డేస్ సమయంలో మీ ఇంటి ముగింటకు ఉత్తమైన పదార్థాల డెలవరీలతో ఇంట్లోనే సౌకర్యవంతంగా వివిధ శ్రేణుల్లో నాణ్యతతో కూడిన విస్తృత నిత్యావసరాలు ,ప్యాకేజ్డ్ ఆహారాలు,స్నాక్స్,తదితర వస్తువులపై 45శాతం వరకు తగ్గింపుతో ఆస్వాదించవచ్చని వెల్లడించింది.



మాట్లాడుతున్న పీఠాధిపతి మదనానంద సరస్వతి స్వామి

## శీతలా మాత ఆలయంలో లక్ష పుష్పార్చన

### అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్అశోక్‌గౌడ్

**నర్సాపూర్, జనవరి 31.ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని శీతలా మాత శ్రీనల్లపోచమ్మ ఆలయం 8వ వార్షికోత్సవ ఉత్సవాల్లో బాగంగా బుదవారం శీతలామాత శ్రీ నల్లపోచమ్మ ఆలయాన్ని రంగంపేట ఆశ్రమ ఫీఠాదిపతి శ్రీ మదనానందసరస్వతిస్వామి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ సన్నిధిలో ఉన్నవేదపండితులు హరిప్రసాద్‌శర్మ, హరికృష్ణశర్మ బృందం అధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్యన అమ్మవారి నామ స్మరణ తో లక్షపుష్పార్చన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో నిర్వహించారు. ఈ లక్ష పుస్పార్చన కార్యక్రమంలో మదనానంద సరస్వతిస్వామి భక్తుల నుద్దేశించి తన ప్రవచనాలను వినిపించారు. అన్ని జన్మలకంటె మానవ జన్మ ఉత్తమమైన జన్మఅని వివరించారు.అందుకు ప్రజలంతా భక్తి బావనలో పయనించి దైవభక్తి కలిగి ఉండాలన్నారు.గత జన్మలో చేసుకున్నపుణపలమే ఈలక్ష పుష్పార్చన కార్యక్రమంలో బాగస్వాములయ్యె అదృష్టం కలిగిందని ఆయన అన్నారు. ఆలయాల్లో దైవ ప్రార్థనలు చేయడం వల్ల మానసిక ప్రశాంతత లబిస్తుందని అందరు దైవ చింతన తోఉండాలని ఆమన సూచించారు.అంతకు ముందు శీతలామాత శ్రీనల్ల పోచమ్మ ఆలయంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు హెచ్‌వి రమణారావు, జగదీశ్వర్, ఆశన్నగారి శ్రీశైలంయాదవ్, సూరారం నర్సింలు, కౌన్సిలర్ లతరమేశ్‌యాదవ్, జన్ముల నర్సింలు, చింత కుంట నాగేశ్,దండుదశరథ,చౌటి బాల్‌రాజు, జింకల ప్రవీణ్, శ్రీకాంత్, ముత్యాలు, బాలు, గోవర్ధన్‌రెడ్డి, కొండి దుర్గేశ్,కొండి నాగభూషణం పాల్గొన్నారు.

### శ్రీనల్లపోచమ్మ ను దర్శించుకున్న నీలం మధు

**నర్సాపూర్, జనవరి 31, ప్రభాతవార్త:** పట్టణంలోని శీతలామాత శ్రీనల్ల పోచమ్మ 8వ వార్షికోత్సవం ఘనంగా ప్రారంభమైంది. వార్షికోత్సవంలో భాగంగా బుధవారం పూజారి హరిప్రసాద్ శర్మతో పాటు ఆలయ కమిటీ సభ్యులు నీలం మధుకు ఘనస్వాగతం పలికారు. ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదాలు మనపై ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు హెచ్‌వి రమణారావు, జగదీశ్వర్, ఆశన్నగారి శ్రీశైలంయాదవ్, సూరారం నర్సింలు, కౌన్సిలర్ లతరమేశ్‌యాదవ్, జన్ముల నర్సింలు, చింతకుంట నాగేశ్, దండుదశరథ, చౌటి బాల్‌రాజు,.జింకల ప్రవీణ్, శ్రీకాంత్, ముత్యాలు, బాలు, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో గొర్రెలకు నీలినాలుక వ్యాధి నివారణ టీకాలు

### పశుసంవర్ధక శాఖ ఏడి వెంకటయ్య



మాట్లాడుతున్న ఏడి వెంకటయ్య, ఏడి జనార్ధన్‌రావు

**నర్సాపూర్, జనవరి 31,ప్రభాతవార్త:** త్వరలో గొర్రెల పెంపకం దారులు గొర్రెలకు నీలి నాలుక వ్యాధినివారణ టీకాలు (భ్లూటంగ్)పంపిణీ చేయడం జరుగుతుందని ఏడి వెంకటయ్య తెలిపారు. బుధవారం నర్సాపూర్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా కు నీలినాలుక వ్యాధి నివారణ టీకాలు 3 లక్షల 39 వేల 903 డోసులు వచ్చాయని తెలిపారు.ఈ టీకాలను త్వరలో నీలి నాలుక వ్యాధితో బాధపడుతన్న గొర్రెలకు ఈ టీకాలు వేయడం జరుగుతందన్నారు.ఈ మేరకు వ్యాధి లక్షణాలు గొర్రెలల్లో జ్వరం ఎక్కువగా రావడం, మూతివాపు, మూతి వద్ద పుండ్లు, పూత రోగం మొదలగు పేర్లతో పిలువడం జరుగుతందన్నారు కాగా వివిద ప్రాంతాల్లో వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న గొర్రెల్లో నాలుక నీలి రంగులోకి మారుతుందన్నారు.ఈ వ్యాధి లక్షణాలు గమనించి వెంటనే పశువైద్యుడిని సంప్రందించి తగిన చికిత్సలు చేయిస్తే వ్యాధి గ్రస్తమైన గొర్రెలు చనిపోకుండా కాపాడుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను తొలగించిన అధికారులు



అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న అధికారులు

**కంది, జనవరి 31, ప్రభాతవార్త:** మండలంలోని చిద్రుప్ప గ్రామంలో హెచ్‌ఎండిఏ అనుమతులు లేకుండా నిర్మించిన నిర్మాణాలను బుధవారం అధికారులు తొలగించారు. ఎంపిఓ మహేందర్‌రెడ్డి అధ్వర్యంలో అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించి అక్రమార్కులకు హెచ్చరికలు చేశారు.

## శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఘనంగా లక్షపుష్పార్చన

### హాజరైన శ్రీశ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ

**రామాయంపేట, జనవరి 31, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలో ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అంగరంగ వైభవంగా భక్తులు భక్తి శ్రద్దలతో బుధవారం సాయంత్రం లక్షపుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీశ్రీ వామనాశ్రమ మహాస్వామీజీ హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం భక్తు స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయం అధ్యక్షుడు గుండు సత్యనారాయణ, కార్యదర్శి ఎనిశెట్టి అశోక్, కోశాధికారి ఎర్రం శ్రీనివాస్, ఆర్యవైశ్య అధ్యక్షుడు పబ్బ సత్యనారయణ, కార్యదర్శి పల్లెర్ల రమేష్, మహిళా కమిటీ అధ్యక్షురాలు ఎనిశెట్టి శ్రీవాణి అశోక్, కార్యదర్శి బొమ్మల లావణ్య, కోశాధికారి గుండు శ్యామల, పిఆర్ఓ కొండూరి మౌలికతో పాటు ఆర్యవైశ్య సభ్యులందరూ పాల్గొన్నారు.

## గుండెపోటుతో తాపీ మేస్త్రీ మృతి...

### తలకొరివిపెట్టిన కూతురు...

**రామాయంపేట, జనవరి 31, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణానికి చెందిన తాపీ మేస్త్రీ మర్కు శ్యామ్ (45) గుండెపోటుతో మంగళవారం అర్థరాత్రి మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎంఎస్ఎస్ఓ తరపున 5వేలరూపాయలు, 10వార్డు కౌన్సిలర్ చింతల రాధాభవాని యాదగిరి 5వేల రూపాయల చొప్పున మొత్తం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందిజేయడం జరిగింది. మృతుడు అకాల మరణ పట్ల సగర సంఘం సభ్యులతో పాటు, తాపీ మేస్త్రీ సంఘం సభ్యులు స్వచ్ఛందంగా పనులు మాని వేసి అంత్యక్రియలలో పాల్గొన్నారు. స్థానిక మంజీరా స్కూల్ యాజమాన్యం సెలవు ప్రకటించడం జరిగింది. అందరితో కలుపుగోరుగా ఉండే మృతుడు శ్యామ్ అకాల మరణం తమను ఎంతగానో కలచివేసిందని పట్టణ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాగా మృతునికి భార్యతో పాటు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. పెద్ద అమ్మాయి స్వయంగా నాన్న అంత్యక్రియలు నిర్వహించడం పలువురిని కంటతడి పెట్టించింది.



ఝరాసంగం పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న శ్రీనివాస్

## పంచాయతి పాలక వర్గానికి సన్మానం

**ఝరాసంగం, జనవరి 31, ప్రభాతవార్త:** పంచాయతీ పాలకుల పదవీ కాలం ముగియడంతో బుధవారం ఝరాసంగం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాలకులను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, ఉపసర్పంచ్ లక్ష్మమ్మ, వార్డు సభ్యులను కార్యదర్శి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గ్రామాభివృద్ధికి తన వంతు కృషి సల్పినట్లు సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐకి సన్మానం



నూతన సీఐ రేణుకను సన్మానిస్తున్న ప్రైవేటు పాఠశాల యజమానులు

**అల్లాదుర్గం, జనవరి 31, ప్రభాతవార్త:** నూతన సీఐ రేణుక బాధ్యతలు స్వీకరించగా ప్రైవేటు పాఠశాలల యజమానులు బుధవారం ఘనంగా సన్మానించారు. సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి అల్లాదుర్గం, రేగోడు, పెద్ద శంకరంపేట్, టేక్మాల్ పోలీసు ఠాణాల పరిధిలోని ప్రైవేటు పాఠశాలల యజమానులు సిఐని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ రేణుక మాట్లాడుతూ ఆయా గ్రామాల నుంచి విద్యార్థుల విద్యను అందుకునేందుకు ప్రయివేటు బస్సులో వెళుతుంటారని, బస్సులు ఆర్‌టిఏ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేవా అని తెలుసుకోవాల్సిన అవసరం పాఠశాల యాజమాన్యంపై ఉంటుందని గుర్తు చేశారు. పరిమితికి మించి విద్యార్థులను బస్సులో తరలిస్తే బస్సును సీజ్ చేస్తామని హెచ్చరించారు. ధృవపత్రాలు అందుబాటులో ఉంచుకుని బస్సులను రోడ్డెక్కించాలని డ్రైవర్లకు సూచించారు. కార్యక్రమంలో అల్లాదుర్గం ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, పాఠశాలల యాజమానులు పాల్గొన్నారు.

## పరీక్షా పే చర్చలో పాల్గొన్న సెయింట్ ఆన్స్ విద్యార్థిని



ప్రధాన మంత్రి పరీక్షా పే చర్చలో పాల్గొన్న సెయింట్ ఆన్స్ విద్యార్థిని

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 31, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోది నిర్వహించిన పరీక్షా పే చర్చలో సంగారెడ్డిలోని సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థిని సాదాన్ సదాఫ్ పాల్గొన్నారు. సంపన్న భారత దేశం కోసం 5 ప్రతిజ్ఞలు అనే కార్యక్రమంలో విద్యార్థిని పాల్గొని పరీక్షలపై ఉన్న సందేహాలను నివృతి చేసుకుని ఉజ్వల భవిష్యత్తు కొరకు తన వంతు కృషి సల్పింది. పరీక్షా పే చర్చలో పాల్గొన్న విద్యార్థిని పాఠశాల కారస్పాండెంట్ కె అంథోనిరెడ్డిని అభినందించి సత్కరించారు. విద్య భవిష్యత్తు, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని, అందుకు విద్యార్థిని సాదన్ సదాఫ్‌ని ఉదహరించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కారస్పాండెంట్ కె అంథోని రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ శుభాకాంక్షలు



వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపుతున్న కార్పొరేటర్

**రామచంద్రాపురం, జనవరి 31, ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన స్నేహశబరీస్‌ను రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ బుధవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ అభివృద్ధికై కార్పొరేటర్ కమిషనర్‌తో చర్చించారు. బాలవిహార్ పార్క్, శ్రీనివాస్ నగర్ కాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, కాకతీయ నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఓల్డ్ ఆర్‌సిపురం మేట్‌మార్కెట్, హిందూ శ్మశానవాటిక, బస్సు రూట్ విస్తరణ, డివడర్‌తో సెంటరన లైటింగ్‌కు ఓవర్‌వ్యూగా కంప్యూటర్లో పూర్తిగా స్థలాలు చేయించడం జరిగింది. త్వరలోనే సంబంధిత అన్ని విభాగాల అధికారులతో పై తెలిపిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తామని, అభివృద్ధి పనుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని కమషనర్ పేర్కొనట్లు కార్పొరేటర్ వివరించారు.

## లింగాయపల్లిలో విద్యార్థులు స్వయం పాలన



చీకోడ్ పాఠశాలలో స్వయంపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

**పాపన్నపేట, జనవరి 31,ప్రభాతవార్త:** లింగాయిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు జ్ఞాపికలను అందచేశారు. విద్యాశాఖ మంత్రిగా ఆర్ సిద్దు, కలెక్టర్‌గా జి వైష్ణవి, డీఈఓగా ఏ స్నేహలత, డిప్యూటీ డీఈఓగా జి జ్యోత్న, ఎంఈఓగా శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులుగా డి పూజలు ఒక రోజు బాధ్యతలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఇఇయు జిల్లా అధ్యక్షులు జి ఆంజనేయులు, ఉపాధ్యాయులు సిద్ది రాములు, శ్రీనివాస్, దశరథం, అశోక్, ప్రభాకర్, పరశురాం, మహేందర్, రమేష్, పుష్పలత, కనకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి ఎస్ఐగా నవత బాధ్యతల స్వీకరణ

**వెల్దుర్తి, జనవరి 31 ప్రభాతవార్త:** వెల్దుర్తి ఠాణా ఎస్ఐగా నవత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు వెల్దుర్తి ఎస్ఐగా పని చేసిన మధుసూదన్‌గౌడ్ మెదక్ ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి నవత బదిలీపై వెల్దుర్తికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవత మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూస్తానన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల నుంచి సిసిఐ పత్తి కొనుగోలు చేయాలి

### రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జయరాజు

**సదాశివపేట, జనవరి 31, ప్రభాతవార్త:** రైతుల నుంచి పత్తిని సిసిఐ కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. మండలంలోని ఆత్మకూర్ రోడ్డులో ఉన్న అన్నపూర్ణ సిసిఐ కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ మార్కెటింగ్ శాఖ, సిసిఐ, ప్రైవేటు వ్యాపారులు కుమ్మక్కయి రైతులను నిండాముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్తిని కొనుగోలు చేయకుండే రైతులను ఆర్థికంగా నష్టాలకు గురవుతారని వాపోయారు. రైతులు పంటను పండిస్తే విచారాలు ప్రభుత్వంవద్ద ఉన్నాయని, పంటను ప్రభుత్వం కొనుగోలు చేయక తప్పదన్నారు. సిసిఐ కొనుగోలు కేంద్రాలవద్ద కనీస సౌకర్యాలు లేవని, రైతులు నిత్యం పాట్లు పడాల్సి వస్తుందని విచారం వ్యక్తం చేశారు. సిసిఐలో కొను గోలు నిలిపివేయడంతో ప్రయివేటు వ్యాపారులు రైతులను దోపిడిచేస్తున్నారని మండిపడ్డారు. సిసిఐ లో క్వింటాలు పత్తిని రూ. 7020 కొంటే వ్యాపా రులు 5 నుంచి 6 వేల రూపాయలే అందిస్తున్నట్లు గుర్తుచేశారు. రైతులను దగా చేస్తున్న అధికారులు, వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి హామి చేయడంతో రైతు సంఘం నాయకులు ధర్నాను విరమించారు. కార్యక్రమంలో రైతు సంఘ: నాయకులు భూషణం, ఏసోబు ప్రసాద్, రైతులు జగదీష్, భాస్కర్, రవి, బాలమణి రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.



పత్తిని సిసిఐ కొనుగోలు చేయాలని దీక్ష చేస్తున్న రైతు సంఘం నాయకులు

## రామంతాపూర్‌లో పంటల వివరాలు సేకరించిన ఏవో

**వెల్దుర్తి, జనవరి 31 ప్రభాతవార్త:** మాసాయిపేట మండలంలోని రామాంతాపూర్ గ్రామంలో బుధవారం ఏవో రాజశేఖర్ వరి పంటలను పరిశీలించి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాసంగిలో నారుమడి దశ నుండి ఆశించి మొగి పురుగు నష్టపరుస్తుందన్నారు. నివారణకు నారుమడిలో కార్బోఫ్యూరాన్ గుళికలు, 600 గ్రాముల పిప్రొనిల్ గుళికలు వేయాలన్నారు. ఒకవేళ నారుమడిలో వేయకపోతే పదిహేను రోజుల వయస్సు ఉన్న వరి పైరులో ఎకరాలకు కార్బోఫ్యూరాన్ గుళికలు, కార్టాప్‌హైడ్రోక్లోరైడ్ గుళికలు చల్లుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వందన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**వెల్దుర్తి, జనవరి 31 ప్రభాతవార్త:** పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు కళ్యాణలక్ష్మి పథకం ఆసరాగా నిలుస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తిలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో 42 లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఇందులో 38 కళ్యాణలక్ష్మి, 4 షాదీముబారక్ చెక్కులు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అనంతరం మండలంలోని ఆరెగూడెం గ్రామంలో కుర్మ సంఘంభవనానికి శంకుస్థాపన చేశారు. అలాగే పంతుల్‌పల్లిలో వైకుంఠ ధామం, సీసీ రోడ్లకు, ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేవిధంగా అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యనరకమంలో జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ సుధాకర్‌గౌడ్, తహశీల్దార్ తులసీరామ్, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, ఆర్ఐ భరత్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## నంది కంది పాలక వర్గానికి సన్మానం



నంది కంది పంచాయతీ పాలకులను సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, జనవరి 31, ప్రభాతవార్త:** మండలంలోని నంది కంది గ్రామ పంచాయితీ పాలక వర్గాన్ని బుధవారం ఘనంగా సన్మానించారు. ఫిబ్రవరి 1వ తారీఖుతో పంచాయితీ పాలక వర్గం పదవి కాలం ముగుస్తుండటంతో బుధవారం పంచాయితీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన ఉపాధ్యాయులు



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

**జహీరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** ఖమ్మంలో ఫిబ్రవరి మాసంలో జరిగే తెలంగాణ ప్రోగ్రేసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలకు జహీరాబాద్ జోన్ నుంచి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ అన్నారు. జహీరాబాద్‌లో జోన్ కన్వీనర్ జానర్ధన్‌రెడ్డి, కో కన్వీనర్ బిచ్చయ్యల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు లక్ష్మయ్య యాదవ్, నాగేశ్వర్, జీవన్‌రావు, నాసర్ పటేల్, రాంచందర్ భీంవంశీ, రాంతీర్థ్ నర్సింలు, నాగన్న, అమృత్, జగదీశ్వర్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి : సిఐ

**చిన్నశంకరంపేట, జనవరి 31,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, అంబేద్కర్ అడుగుజాడ్లో ప్రతిఒక్కరు నడవాలని రామాయంపేట సీఐ వెంకట్ తెలిపారు. బుధవారం మండల పరిధి కామారంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారన్నారు. ఆయన చూపిన మార్గంలో నడిచి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పూలపల్లి యాదగిరి యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు, వైస్ ఎంపీపీ సత్యంగౌడ్,సత్యనారాయణ, ఎమార్పిఎస్ నాయకులు మురళి,క్రరె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

**వెల్దుర్తి, జనవరి 31 ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తూప్రాన్ మండలానికి చెందిన ప్రజా గాయకుడు గద్దర్ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని, ఆటపాటలతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారాన్నరు. అందరి మన్ననలు పొందిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని వారు కొనియాడారు. గద్దర్ ఆశయాలను వారు నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు పోతరాజు కుమార్, నాయకులు అశోక్, రమేష్, శేఖర్, పోచయ్య, రవి పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో పాత పంటల జాతర ఊరేగింపు



పట్టణంలో పాత పంటల జాతర ఊరేగింపును ప్రారంభిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** డిడిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాత పంటల జాతర ఊరేగింపును బుధవారం పట్టణంలోని బాగారెడ్డి స్టేడియం నుంచి అందంగా అలంకరించిన ఎడ్ల బండ్ల ఊరేగింపును అధికారులు ప్రారంభించారు. బండ్ల ఊరేగింపును ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అస్లామ్ ఫారేకి జాతర ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాత పంటల విత్తనాల్లో గల పోషక విలువలపై అవగాహన కల్పించారు. పాత పంటల భోజనంను స్వీకరిస్తే కలిగే ప్రయోజనాలపై సూచించారు. జాతర ఊరేగింపు పట్టణంలోని జాతీయ రహదారి గుండా కెనురా బ్యాంక గుండా సంఘమిత్ర పాఠశాల వరకు కొనసాగింది. ఆట పాటలతో జాతరను ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ, జాతర కో-ఆర్డినేటర్ యస్ వినయ్ కుమార్, డిడిఎస్ సిబ్బంది చుక్కమ్మ, పూలమ్మ, చినన నర్సమ్మ, మంజుల, విజయలక్ష్మి, లక్ష్మమ్మ, అల్గోల్ నర్సమ్మ, చంద్రమ్మ, వినయ్‌కుమార్, బాలయ్య, మొగులయ్య, కమల్మ, శ్రీలయ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

**చిన్నశంకరంపేట, జనవరి 31,ప్రభాతవార్త:** ఉపాధీ హామీ పథకం ద్వారా మండలంలోని అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని డీఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేటలో 13వ విడత జాతీయ ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజీక తనిఖీ ప్రజాదర్బార్‌లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై ఆడిటింగ్‌ను చేపట్టారు. మండల వ్యాప్తంగా ఉపాధిహామీ పథకం ద్వారా రూ.6.50కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వివిధ గ్రామాలలో చేపట్టిన పనుల్లో ఈజీఎస్ సిబ్బంది అవకతవకలకు పాల్పడ్డారని వారినుండి రూ.1,01,020 రికవరి చేయాలని, పెనాల్టి రూ.1500 రుపాయలను విధించినట్లు ఆయన తెలిపారు. నిర్దేశించిన సమయంలో డబ్బులను జమచేయాలని, పనులు, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు గ్రామీణాభీవృద్ధిశాఖ అధికారి విరోజ, హెచ్‌ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి, జిల్లా అధికారులు రమాకాంత్, శ్రావణ్, దేవేందర్, ఎంపీడీవో ప్రవీణ్, ఎంపివో గిరిధర్‌రెడ్డి,ఏపీవో వెంకటసాయిగౌడ్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




రికార్డులను తనిఖీ చేస్తున్న డీఆర్డీవో శ్రీనివాస్

# అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**శివ్వంపేట, జనవరి 31 ప్రభాతవార్త:** అబద్ధపు హామీలు ఇచ్చి రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి రావడం దారుణమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శభాష్‌పల్లి, గోమారం, పెద్దగొట్టిముక్కుల, శివ్వంపేట గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను అక్కడి సర్పంచులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ్వంపేటలో ఆమె మాట్లాడుతూ అన్ని మండలాలకు ధీటుగా శివ్వంపేట మండల కేంద్రంలో అభివృద్ధి పనులు భేషుగ్గా జరిగాయని, దీనికి ముఖ్య కారణం ప్రస్తుత స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త సహకారమేనన్నారు. అదేవిధంగా సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్, ప్రజల తో కలిసి శివ్వంపేట గ్రామ పంచాయతీని ఆదర్శంగా చేసుకోవడం అభినందనీయమని చెప్పారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సర్పంచితో పాటు వార్డు సభ్యులందరూ కలిసి ఇదే వేదికపై ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పి. మాధవరెడ్డి, భాష్‌పల్లి సర్పంచి పార్వతి సత్యం, పెద్దగొట్టిముక్కుల సర్పంచి చంద్రకళ శ్రీశైలం యాదవ్, గోమారం సర్పంచి లావణ్య మాధవరెడ్డి, నాయకులు పిట్ల సత్యనారాయణ, పిల్లుట్ల నర్సింహారెడ్డి, వంజరి కొండల్, పోచాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచి శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, జెడ్పీటీసీ మహేష్‌గుప్త

## మహనీయుల జీవితాలు నేటితరాలకు స్ఫూర్తిదాయకం

### -ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**అమీన్‌పూర్, జనవరి31 ప్రభాతవార్త:** మహనీయుల జీవితాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడలో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహం, స్వామి వివేకానంద, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పూర్తి పారదర్శకతతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున మహనీయుల విగ్రహాలను సొంత నిధులతో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచి నితీషా శ్రీకాంత్, గ్రామ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సహకార సంఘం రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం

**రామాయంపేట, జనవరి 31, ప్రభాతవార్త :** రామాయంపేట సహకార సంఘం పంపిణీచేసే వివిధ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంఘం చైర్మన్ బాదె చంద్రం సూచించారు. బుధవారం రామాయంపేట సహకార సంఘం నుండి చైర్మన్ బాదె చంద్రం, సీఈవో పుట్టి నర్సింలు నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామానికి చెందిన అందె రాజయ్యకు ఫౌల్ట్రీ లోన్ కింద రూ.8,02,500 చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సంఘం అన్ని రకాల లోన్‌లు ఫౌల్ట్రీ, షీప్, డైరీ, రైతు నేస్తం, ల్యాండ్ డెవలప్‌మెంట్ తదితర లోన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆర్‌టిఏ కార్యాలయంలో రక్తదాన శిబిరం

**కంది, జనవరి 31, ప్రభాతవార్త:** బుధవారం ఆర్‌టిఏ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి స్వచ్ఛందంగా చేరుకున్న 46 మంది 46 యూనిట్ల రక్తాన్నా దానం చేశారు. మోటార్ వెహికల్ అధికారులు కరణ్,కృష్ణ వేణి, శ్రీనివాస్‌ల సమక్షంలో రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బ్లడ్ బ్యాంక్ సంగారెడ్డి వారి సౌజన్యంతో కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంగారెడ్డి కార్యదర్శి కె చందర్, బ్లడన బ్యాంక్ సంగారెడ్డి వైద్యాధికారి నరేశ్, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి ఆర్ రాజు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఇండియ్ రెడ్ క్రాస్ వలంటీర్లు, రక్తదాతలు హాజరయ్యారు.

## చెక్‌ముకి టాలెంట్ పరీక్ష నిర్వహణ

**కంది, జనవరి 31, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు బుధవారం జన విజ్ఞాన ఆధ్వర్యంలో మండల స్థాయ చెక్‌ముకి పోటీ పరీక్షలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు మండలస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. మండల స్థాయిలో ప్రతిభ చాటిన 9 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు అధికారులు పేర్కొన్నారు. మండల స్థాయి పోటీలలో ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో కొత్వాల్ హైస్కూల్ విద్యార్థులు సింధూజ, అల్ఫియానాజ్‌లు, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగం నుంచి చేర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పూజిత, అభినయ, అల్ఫియా సుల్తానలు, ప్రభుత్వ తెలుగు మీడియం విభాగంలో చేర్యాల జిల్లా పరిషత్ విద్యార్థులు సంజన, చంద్రిక, సాయి చరణ్‌లు ప్రథమ స్థానంలో నిలిచినట్లు అధికారులు పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని ఆక్రమించిన విద్యార్థులకు చేర్యాల కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ వెంకట రాజయ్య సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో జేవివి నాయకులు ఎం.సోమశేఖర్, ఉపాధ్యాయులు రాజశేఖర్, శుకుర్, రీన తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంకు ఝరాసంగం భక్తుల పాదయాత్ర

**ఝరాసంగం, జనవరి 31, ప్రభాతవార్త:** మండల కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్‌లో శ్రీశైలంకు భక్తులు పాదయాత్రగా బుధవారం బయలుదేరారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు గ్రామంలోని శ్రీకేతకి సంగమేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రాదయాత్రగా పయనమయ్యారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, ఆలయ ప్రధాన అర్చకులు బసయ్యస్వామి, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, సంజు సింగ్, శివ శంకర్ పాటిల్, వైద్య ఉమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి

### -రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతిస్వామి



భక్తులకు ప్రవచనాలు ఇస్తున్న మాధవానంద సరస్వతి స్వామి

**కొల్చారం, జనవరి31 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆధ్మాత్మిక భావాలు కలిగి ఉండాలని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి పేర్కొన్నారు. బుధవారం కొల్చారంలోని శివాలయం, రేణుకా ఎల్లమ్మ, వీరభద్ర ఆలయాలతోపాటు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ ఆలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్యాత్మిక ప్రవచనాలు వినిపించారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో పయనించాలన్నారు. అంతకుముందు ఎల్లమ్మ దేవాలయం, వీరభద్ర ఆలయం, శివాలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉమా రాజాగౌడ్, ఎంపీటీసీ అరుణ కృష్ణాగౌడ్, వీరభద్ర ఆలయం, శివాలయం, రేణుకా మాతా ఆలయ కమిటీల ప్రతినిధులు జూలకంటి సంగమేశ్వర్, వడ్ల ప్రభాకర్, గంగసాని రాజిరెడ్డి, ఆనంద్‌రాజు, ర్యాగల వీరయ్య, శ్రీశైలం, కరిణ్‌గౌడ్, రాజేందర్ గౌడ్, శేఖర్‌గౌడ్, ఆశన్నగారి అంజయ్య, చంటయ్య, నాగరాజు, శేఖర్, ఎండుగుల కృష్ణ, యాదగిరి, బొజ్జ వెంటరమణ, పాండురంగాచారి, బొజ్జ వీరేశం, చౌరిగారి భాస్కర్, తమ్మలి సంతోష్, చౌరిగారి సంతు, అశోక్, సిద్ధిరాములు, పూజారులు చల్లూరి కృష్ణశర్మ, మురళీధర్, బక్కప్ప పాల్గొన్నారు.

## సోలార్‌తో గ్రామాన్ని మరింత కాంతిమయం చేస్తాం

### -పిల్లుట్ల సర్పంచి పెద్దపులి రవి

**శివ్వంపేట, జనవరి 31 ప్రభాతవార్త:** తమ శక్తి మేరకు చేసిన అభివృద్ధి పనులే కాకుండా సెహగల్ స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సోలార్ లైట్లతో గ్రామాన్ని మరింత కాంతిమయం చేస్తామని పిల్లుట్ల సర్పంచి పెద్దపులి రవి అన్నారు. బుధవారం సర్పంచి రవి అధ్యక్షతన సెహగల్ సంస్థ ప్రతినిధులు వేమ నారాయణ, సాయికుమార్‌ల ఆధ్వర్యంలో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేయగలిగామని సెహగల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలకు కల్పించడం కోసమే సోలార్ లైట్లను అమర్చడం జరిగిందన్నారు. సంస్థ ప్రతినిధి వేమ నారాయణ మాట్లాడుతూ గ్రామస్థుల అభీష్టం మేరకే కావాల్సిన చోట సెహగల్ ఫౌండేషన్ సహకారంతో సోలార్ లైట్లను బిగించడం జరుగుతుందన్నారు. అంతకుముందు గ్రామా పటాన్ని ముగ్గుతో వేసి లైట్లను బిగించడం కోసం మార్కింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సులోచన నర్సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచి నాయిని దామోదర్, నాయకులు రాఘవరెడ్డి, భాసంపల్లి శ్రీధర్‌గౌడ్, పెద్దపులి యాదగిరి, పిల్లి శివకుమార్, బుర్ర పోచాగౌడ్, బుర్ర సత్యనారాయణ, పెద్దపులి శంకర్, చింత స్వామి, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## కొప్పులపల్లిలో పౌరహక్కుల దినోత్సవం

**వెల్దుర్తి, జనవరి 31 ప్రభాతవార్త:** మాసాయిపేట మండలంలోని కొప్పులపల్లి గ్రామంలో బుధవారం తహశీల్దార్ జ్ఞానజ్యోతి, ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో కుల వివక్షత ఉండరాదని, రెండు గ్లాసుల పద్ధతి పాటించకూడదన్నారు. కులాలకుఅతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రకమలో పెద్దలు,యువకులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు